క్లుప్తంగా

మహిళలు భాగస్వాములు కావాలి

నల్లగొండ టూటౌన్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతోత్సవంలో మహిళలు భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ కేవీ రమణాచారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు సంబంధిత(ఉమెన్స్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత) అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. స్వచ్ఛ పట్టణంగా నల్లగొండను తీర్చిదిద్దుకుందామని తె లిపారు. http://sbmurban.org వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈనెల 31న మహిళలు ప్రతి వార్డు నుంచి స్వచ్ఛ మార్షల్ మార్చ్ లో పాల్గొనాలని కోరారు.

దుర్గా ఆలయ హుండీ లెక్కింపు

చిట్యాల : పట్టణంలోని శ్రీకనకదుర్గా ఆలయం హుండీని బుధవారం నిర్వహించిన లెక్కింపులో రూ.1,89, 570 వచ్చినట్లు ఆలయ మేనేజర్ నాగిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతేడాది మార్చి 30వ తేదీనుంచి బుధవారం(మార్చి 29వ తేది వరకు) లెక్కింపు వరకు ఈ హుండీ ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు.

న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక


వీరస్వామి, అధ్యక్షుడు


వెంకటరమణ, కార్యదర్శి

నకిరేకల్ : నకిరేకల్‌లో న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆసంఘం బుధవారం ప్రకటించింది. అధ్యక్షుడిగా అక్కెనపల్లి వీరస్వామి, ఉపాధ్యక్షుడిగా దోడ సోమయ్య, కార్యదర్శిగా ఉప్పల వెంకటరమణ, సహాయ కార్యదర్శిగా వంగూరి వెంకన్న, కోశాధికారిగా బొబ్బిలి నరసింహారెడ్డిలు ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి ఓంకార్ ప్రకటించారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ

చిట్యాల : మండలంలోని వట్టిమర్తి గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం ఆ గ్రామానికి చెందిన యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరిక్రిష్ణ పరీక్ష ప్యాడ్లు, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ జాల యాదగిరి, ఉపాధ్యాయులు యాదయ్య, ఆనంద్, రామక్రిష్ణ, రాజు, సూర్యాప్రకాష్, నిరజ, అరుణకుమారీ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

నకిరేకల్ : నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని టీపీసీసీ నేత దైద రవీందర్ కోరారు. బుధవారం ఆయన నకిరేకల్‌లో పార్టీ ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదిరోజుల నుంచి ధాన్యం కేంద్రాలకు రైతులు తీసుకువస్తున్నారని తెలిపారు. వెంటనే అధికారులు చొరవ చూపి కేంద్రాలను తెరవాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు యాసఫ్, ముద్దం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ఫిల్టర్ బహూకరణ

కేతేపల్లి : మండలంలోని గుడివాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తాగునీటి అవసరాలు తీర్చేందుకు కదిరే నరసింహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమకూర్చిన రూ.25 వేల విలువైన వాటర్ ఫిల్టర్‌ను బుధవారం ఫౌండేషన్ ప్రతినిధులు పాఠశాల యజమాన్యానికి బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి కదిరె వీరేందర్, పాల్గొన్నారు.

పాఠశాలకు ఎల్ఈడీ టీవీ అందజేత

నార్కట్‌పల్లి : మండలంలోని షాపెల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు బుధవారం లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ తీగల మోహన్ రావు డిజిటల్ ఎల్ఈడీ టీవీని బహూకరించారు. అనంతరం క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ సెక్రటరీ బండా సాగర్‌రెడ్డి, ట్రెజరీ దుబ్బాక వెంకట్‌రెడ్డి, జోన్ చైర్మన్ ఆదిరెడ్డి, యాదయ్య, నర్సాజి, రఘు, విష్ణు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, ఉపాధ్యాయులు రవి, శ్రీను తదితరులున్నారు.

ఉన్నత లక్ష్యాలను సాధించాలి

చిట్యాల : విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని నార్కట్‌పల్లి సీఐ కె.శివరాంరెడ్డి అన్నారు. చిట్యాల పట్టణంలోని సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో బుధవారం నిర్వహించిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ గట్టు కిరణ్‌కుమార్ విద్యార్థులకు తగిన సూచనలు చేశారు. ఈ వీడ్కోలు సమావేశం సందర్భంగా పలువురు విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆ స్కూల్ ప్రిన్సిపాల్ గట్టు అలెగ్జాండర్‌రెడ్డి, డైరెక్టర్‌లు జమీరొద్దీన్, బోళ్ల జానకిరాంరెడ్డి, యాదగిరిరెడ్డి, యాదగిరి, పద్మ, ఉపాధ్యాయులు నర్రా బిక్షంరెడ్డి, లావణ్య, శోభారాణి, సునిత, అర్చన, పావని, స్వాతి, లక్ష్మీ, శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా బడ్జెట్ రూపకల్పన

- నీలగిరి మున్సిపల్ బడ్జెట్ రూ. 784.86 కోట్లు
- మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి
- బడ్జెట్ సమావేశానికి దూరంగా కాంగ్రెస్, బీజేపీ సభ్యులు


మాట్లాడుతున్న చైర్మన్ సైదిరెడ్డి, చిత్రంలో అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్


విపక్ష సభ్యులు హాజరుకాకపోవడంతో ఖాళీగా ఉన్న కుర్చీలు

నల్లగొండ టూటౌన్ : మున్సిపాలిటీ బడ్జెట్ ప్రణాళికాబద్ధంగా రూపకల్పన చేసినట్లు మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం నీలగిరి మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మున్సిపల్ బడ్జెట్ సమావేశం చైర్మన్ మందడి సైదిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నీలగిరి పట్టణాన్ని దత్తత తీసుకోవడంతో వందల కోట్ల నిధులతో రహదారుల విస్తరణ, సెంట్రల్ లైటింగ్, పార్కుల అభివృద్ధి, పట్టణ సుందరీకరణ , వెజ్ నాన్‌వెజ్ మార్కెట్, రైతు బజార్, ఐటీ హబ్ నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పానగల్ ఉదయం సముద్రం, వల్లభరావు చెరువు, నీలగిరి కళాభారతి నిర్మాణాలకు డీపీఆర్ పూర్తవుతుందని, త్వరలోనే టెండర్లు పిలుస్తారన్నారు. మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సహకారంతో రాష్ట్రంలోనే పట్టణం ఆదర్శంగా ఉంటుందని తెలిపారు. పన్నులు, గ్రాంట్స్‌లతో కలుపుకొని రూ.784 కోట్ల 86 లక్షల 20 వేల బడ్జెట్ ఆమోదించుకుంటామని తెలిపారు. అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా మాట్లాడుతూ పెరిగుతున్న ఖర్చులకు అనుగుణంగా మున్సిపాలిటీ ఆదాయ వనరులు పెంచుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ కె.వీ. రమణాచారి మాట్లాడుతూ అమృత్‌సిటీ, ఎస్‌డీఎఫ్ కింద వచ్చిన నిధులనే బడ్జెట్‌లో పెట్టినట్లు తెలిపారు. ఎస్‌డీఎఫ్ కింద రూ.90 కోట్లు తీసుకొచ్చి వార్డుల అభివృద్ధికి కేటాయించుకుందామని తెలిపారు. అనంతరం బడ్జెట్ ఆమోదిస్తున్నట్లు చైర్మన్ మందడి సైదిరెడ్డి ప్రకటించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్‌గౌడ్, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ కో ఆప్షన్ సభ్యుడు కొండూరు సత్యనారాయణ, అసిస్టెంట్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఏసీపీ నాగిరెడ్డి, ఇతర అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

దూరంగా కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్లు

మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్లు హాజరుకాకుండా దూరంగా ఉన్నారు. బడ్జెట్ రూపకల్పనలో తమను సంప్రదించడంలేదనే కారణంతో సమావేశానికి రాలేదు. మున్సిపల్ కొత్త చట్టం 2021, 216 జీఓ ప్రకారం కౌన్సిల్ సభ్యులలో 1/3 ఉంటే సమావేశాలు నిర్వహించాలని చట్టం చెబుతుందని అధికారులు చెబుతున్నారు. ఎన్నికల సమయంలో తప్ప ఏ సమావేశంలోనైనా 48 సభ్యులకు గాను 17 మంది సభ్యులు ఉంటే ఏజెండ ను ఆమోదించుకునే వెసులు బాటు ఉండడంతో అధికార పార్టీకి కలిసివచ్చింది. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్, బీజేపీ సభ్యుల గైర్హాజరుతో సమావేశ మందిరం బోసి పోయింది. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు కౌన్సిలర్లు పిల్లి రామరాజు యాదవ్, జెర్రిపోతుల అశ్విని హాజరు కాలేదు. మొత్తం సభ్యులు కాగా 21 మంది మాత్రమే సమావేశానికి హాజరు అయ్యారు.

అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టాలి

- అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా

చిట్యాల : మున్సిపాలిటీలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి, నిర్మాణ పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని జిల్లా అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు) ఖుష్బూ గుప్తా అన్నారు. చిట్యాల మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వార్షిక బడ్జెట్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. చిట్యాల మున్సిపాలిటీలో 2023-24 గాను వివిధ పన్నుల, ఆదాయ, ప్లాన్, నాన్ ప్లాన్ గ్రాంట్ ద్వారా 21.01 కోట్ల బడ్జెట్‌ను సమావేశంలో ఆమోదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి, మేనేజర్ నుజ్జహత్, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్‌లు, అధికారులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి


సమావేశంలో పాల్గొన్న చైర్మన్, వైస్‌చైర్మన్, కౌన్సిలర్లు

చండూరు : చండూరు మున్సిపాలిటీ అభివృద్ధికి అందరూ సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో బడ్జెట్‌పై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023-24 వార్షిక బడ్జెట్ ఆదాయం రూ 59.81 కోట్లు , వ్యయం రూ 59.79 కోట్లు మిగులు బడ్జెట్ 2.10 లక్షలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మొయుజుద్దీన్, వైస్ చైర్‌పర్సన్ దోటి సుజాత, కౌన్సిలర్లు తోకల వెంకన్న, అన్నెపర్తి శేఖర్, కోడి వెంకన్న, అనంత మంగమ్మ, కొన్‌రెడ్డి యాదయ్య, గుంటి వెంకటేశం, చిలుకూరి రాధిక, మంచుకొండ కీర్తి, కో ఆప్షన్ సభ్యులు రావిరాల నగేష్, కైరుభేగం పాల్గొన్నారు.

కోట్లలో నిధులు వస్తే వార్డుల్లో అభివృద్ధి ఏదీ?

- కాంగ్రెస్ కౌన్సిలర్లు

నల్లగొండ టూటౌన్ : నీలగిరి పట్టణానికి వందల కోట్ల నిధులు వస్తున్నాయని చెబుతున్నారు సరే .. కానీ వార్డుల్లో అభివృద్ధి ఎక్కడా అని కాంగ్రెస్ కౌన్సిలర్లు కేసాని వేణుగోపాల్‌రెడ్డి, బొజ్జ శంకర్, హిమబిందు ప్రశ్నించారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బడ్జెట్‌లో వందల కోట్లు చూపించి వార్డుల్లో అభివృద్ధి పనులు ఎందుకు చేయడంలేదో అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కౌన్సిల్ సమావేశంలో కోరం లేకున్నా బడ్జెట్ ఆమోదించడం సరైందికాదన్నారు. బడ్జెట్ రద్దు చేసి కౌన్సిలర్లందరితో చర్చించి కొత్త బడ్జెట్ తయారు చేయాలని డిమాండ్ చేశారు. 58,59 జీఓ ప్రకారం పేదలకు క్రమబద్ధీకరించకుండా ఐటీ చెల్లించే ధనవంతులకు మున్సిపల్ ఆస్తులను కట్టబెడుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు బొడ్డు ధనలక్ష్మి, జూలకంటి ధనలక్ష్మీ శ్రీనివాస్, కర్నాటి కరుణాకర్‌రెడ్డి, బుర్రి రజిత యాదయ్య, ఏర్పుల తర్షణ రవికుమార్, రూబి అమేర్, ఫరహానా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసే ప్రయత్నం

నల్లగొండ టూటౌన్ : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసే ప్రయత్నం జరగుతుందని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్ అన్నారు. బుధవారం బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానికు ప్రజా ప్రతినిధులను బడ్జెట్ ప్రణాళికలో భాగస్వాములను చేయకుండా మున్సిపల్ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వందల కోట్లు అప్పులు తెచ్చి మున్సిపల్ కౌన్సిల్‌లో పెట్టకుండా పట్టణంలో అభివృద్ధి చేస్తున్నామని చెబుతూ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఒత్తిడితో మున్సిపల్ ఆస్తులను వ్యాపారుల పరం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, దాన్ని బీజేపీ సహించబోదన్నారు. కేసీఆర్ దత్తత తీసుకున్న పట్టణంలో అభివృద్ధి పేరిట అవినీతి జరుగుతుందని ఆరోపించారు. విలీన గ్రామాల్లో అభివృద్ధి లేదని, పన్నులు వసూలు తప్ప వార్డుల్లో ఎక్కడా కూడా నిధుల కేటాయింపు లేదన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు రావిరాల పూజిత వెంకటేశ్వర్లు, గుర్రం ధనలక్ష్మీ వెంకటేశ్వర్లు, నాయకులు కంకణాల నాగిరెడ్డి, బొజ్జ నాగరాజు, దాసరి సాయి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం


చెర్కుపల్లిలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ మాధవి

కేతేపల్లి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని చెర్కుపల్లి గ్రామంలో కేతేపల్లి వైస్ ఎంపీపీ మాధవి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో కంటి సమస్యలు ఉండి ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకునే స్థోమత లేని నిరుపేదల కోసమే సీఎం కేసీఆర్ ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కనగల్ : మండల పరిధిలోని జి యడవల్లి, చర్లగౌరారం గ్రామాల్లో కంటి వెలుగు పరీక్షలు కొనసాగుతున్నాయి. బుధవారం 311మంది కంటి పరీక్షలు చేసుకున్నట్లు మండల వైద్యాధికారి వరుదిని తెలిపారు. 49మందికి కంటి అద్దాలను పంపిణీ చేసిన ట్లు, మరో 36మందికి అద్దాలను ఆర్డర్ పెట్టినట్లు తెలిపారు. 49మందికి కంటి ఆపరేషన్లు చేయాలన్నారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే


ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని 7వ వార్డు నేషనల్ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ముస్లింలతో కలిసి ఇఫ్తార్ విందు చేశారు. మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దేవేందర్, గణేష్, శ్రీనివాస్‌రెడ్డిలు ఉన్నారు.

శ్రీరామనవమి ఉత్సవాలకు ఆలయాలు ముస్తాబు


ముస్తాబైన కొర్లపహాడ్ రామాలయం

కేతేపల్లి : మండలంలోని వివిధ గ్రామాల్లో శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఆలయాలు ముస్తాబయ్యాయి. మండల పరిధిలోని కొర్లపహాడ్, బండపాలెం, కేతేపల్లి, చీకటిగూడెం తదితర గ్రామాలలో గల ప్రసిద్ధిగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాల్లో శ్రీరామ నవమిని ఘనంగా నిర్వహించేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. బండపాలెంలో పురాతనంగా ఉన్న పెద్ద రాతిగుట్టపై వెలిసిన ఆలయంలో, కొర్లపహాడ్ రామాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలను ప్రతిఏటా ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 30న బలిహరణ, శ్రీస్వామివారి కల్యాణం, అన్నదానం, 31న నిత్యహోమం, బలిహరణ, ఏప్రిల్ 1న మహాపూర్ణాహుతి, చక్రతీర్థం, రాత్రి రథోత్సవం, 2న సుప్రభాత సేవ, అర్చనలు, భక్తులకు దైవ దర్శనం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బండపాలెం ఆలయ కమిటీ చైర్మన్ మారం మీనారెడ్డి తెలిపారు. వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

ఎమ్మెల్యేకు వినతి

కట్టంగూర్ : వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ తెలంగాణ ఐకేపీ వీఓఏ యూనియన్ కట్టంగూర్ ఆధ్వర్యంలో బుధవారం నార్కట్‌పల్లిలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షురాలు బండ నాగమణి మాట్లాడుతూ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఆరోగ్య భీమా సౌకర్యం, సెర్ప్ నుంచి ఐడీ కార్డులు, అర్హులైన వీఓఏలను సీసీలుగా ప్రమోషన్లు, ప్రతి గ్రామ సంఘానికి పక్కా భవనం నిర్మాంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం కార్యదర్శి బి. నాగేష్, ఉపాధ్యాక్షురాలు పి.సులోచన, కంచర్ల సుజాత, కదారి జ్యోతి, నూనె శోభ, రెహనా, సీహెచ్ నాగమణి ఉన్నారు.

చిరుధాన్యాలతో రక్తహీనత దూరం


చిరుధాన్యాలపై అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ లావణ్యకుమారి

మర్రిగూడ : గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం ద్వారా రక్తహీనత నుంచి దూరం కావచ్చని చింతపల్లి సీడీపీఓ లావణ్యకుమారి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఐసీడీఎస్, ఐఎస్ఆర్ఈఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి పెరటిలో చిరుధాన్యాల మొక్కలను పెంచడం, ఆర్ఓ వాటర్, మిషన్‌భగీరథ నీటిలో తేడాలను ఆమె వివరించి పలు సూచనలు చేశారు. చిరుధాన్యాలతో ఎగ్జిబిషన్, వంటకాలు చేసిన వారికి ఆమె బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫ్లోరైడ్ విముక్తి పోరాట సమితి కన్వీనర్ కంచుకట్ల సుభాష్, ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు, డీటీ తారకరామన్, ఏఓ ఆవుల స్పందన, డాక్టర్ స్పందన, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మిర్యాల పద్మ, ముమ్మడి యశోద, ఏపీఎం సంకు హరి, ఏసీఓ ఉమా, ఐఎస్ఆర్ఈఎం ఫౌండేషన్ సభ్యులు కల్యాణ్, శివ, అంగన్‌వాడీ టీచర్లు, రైతులు, సమభావన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

చండూరు : చండూరు మండలం గుండ్రపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. బాలింతలు, గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని టీచర్లు సూచించారు. కార్యక్రమంలో శిరీషా, పుష్పవేణి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

మునుగోడు : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పేద కుటుంబాలకు చెందిన చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలని మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న కోరారు. బుధవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ వెంకటమ్మ, సూపర్ వైజర్ రంగమ్మ పాల్గొన్నారు.

శ్రమిస్తే లక్ష్య సాధన తేలిక


మాట్లాడుతున్న కోడి శ్రీనివాసులు

రామగిరి(నల్లగొండ) : శ్రమిస్తే లక్ష్య సాధన తేలిక అవుతుందని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు అన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని న్యూస్ పాఠశాలలో నిర్వహించిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పట్టుదలతో చదివితే జీవితంలో అనుకున్నది సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు యానాల ప్రభాకర్‌రెడ్డి, న్యూస్ పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డిలు, ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ప్రిన్సిపాల్ తిరుమల్‌రెడ్డి, స్పందన, ఉపాధ్యాయులు ఫాతిమా, పర్వత్‌రెడ్డి, మల్లారెడ్డి, నగేష్, లింగయ్య, స్వామి, వెంకటయ్య పాల్గొన్నారు.

స్వచ్ఛ నకిరేకల్‌గా తీర్చిదిద్దుదాం


నకిరేకల్ : స్వచ్ఛతోత్సవ్ ర్యాలీలో మున్సిపల్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు

నకిరేకల్ : తడి, పొడి చెత్తను వేరు చేసి స్వచ్ఛ నకిరేకల్‌గా తీర్చిదిద్దుదామని నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, కమిషనర్ బాలాజీ అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ నిర్వహిస్తున్న స్వచ్ఛతోత్సవ్‌లో భాగంగా స్థానిక మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మెయిన్ సెంటర్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కౌన్సిలర్లు గాజుల సుకన్య, రాచకొండ సునీల్, పల్లే విజయ్, మెప్మ భాద్యులు పద్మజ, పర్యావరణ పరిరక్షణ వేదిక ప్రతినిధ కనుకుంట్ల విద్యాసాగర్ రెడ్డి, శానటరీ ఇన్ స్పెక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

పంట నష్టం సర్వే పారదర్శకంగా నిర్వహించాలి


మాట్లాడుతున్న ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి

నార్కట్‌పల్లి : అకాల వర్షాలు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వానకు దెబ్బతిన్న పంటల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని ఇటీవల కురిసిన వడగళ్ల వాన, ఈదురుగాలులతో పెద్దఎత్తున పంట నష్టం వాటిల్లిందని, వ్యవసాయ అధికారులు పారదర్శకంగా గ్రామాల్లో సర్వే నిర్వహించి నష్టపోయిన రైతులకు మనోధైర్యం కల్పించాలన్నారు. పంట నష్టం సర్వే నిర్వహించి నివేదిక ద్వారా ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వం ఆ నివేదిక ద్వారా నష్టపరిహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ యాదగిరి, మండల రైతు బంధు అధ్యక్షుడు యానాల అశోక్‌రెడ్డి, , వ్యవసాయ అధికారి గిరి ప్రసాద్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.

రసాయన పరిశ్రమలో రెవెన్యూ అధికారుల విచారణ

చిట్యాల: మండలంలోని వెలిమినేడు గ్రామ పంచాయతీ పరిధిలోని హిండస్ రసాయన పరిశ్రమలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని ఆ గ్రామానికి చెందిన బైకాని నాగరాజు, ఏర్పుల శ్రీశైలం, అంజయ్య, మహేష్ ఇటీవల జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం చిట్యాల గిర్దావర్ రశీద్ తమ సిబ్బందితో వెళ్లి ఆ రసాయన పరిశ్రమలో విచారణ చేపట్టారు. సిబ్బందితో మాట్లాడి పలు వివరాలు సేకరించారు. అనంతరం ప్లాంట్ల నిర్మాణాలకు సంబంధించిన అనుమతి, నాలా పర్మిషన్ పత్రాలు ఇవ్వాలని కోరగా గురువారం అందజేస్తామని పరిశ్రమ అధికారులు చెప్పినట్లు తెలిపారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

కనగల్ : మండల వ్యాప్తంగా జరుగుతున్న సీసీ రోడ్ల పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎంపీపీ కరీంపాషా అన్నారు. బుధవారం మండల పరిధిలోని బాలసాయిగూడెంలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. సంబంధిత అధికారులు పనులుపై నిత్యం పర్యవేక్షణ ఉండాలన్నారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ రాంగిరి శ్రీధర్‌రావు, ఎంపీటీసీ మల్లికంటి రాజు, గోగు అజయ్‌రెడ్డి, నల్లబోలు సైదిరెడ్డి, సుంకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఏమిరెడ్డి సైదిరెడ్డి, గోగు గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఓబీసీ, ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో దీక్ష


దీక్ష చేస్తున్న నాయకులు

నల్లగొండ : కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దును ఖండిస్తూ కాంగ్రెస్ ఓబీసీ, ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం ఎదుట బుధవారం నిరసన దీక్ష చేపట్టారు. కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు జిల్లపల్లి పరమేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్ మాట్లాడుతూ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రాహుల్‌గాంధీ చేపట్టిన ×హాథ్ సే హాథ్ జోడో×యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించడంతో జీర్ణించుకోలేక కక్షపూరితంగా బీజేపీ ప్రభుత్వం సభ్యత్వం రద్దుచేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేశ్‌రెడ్డి, సరస్వతి, సు భాష్, భాగ్య, విజయ్ కుమార్, వెంకటరెడ్డి, గౌతం, మదన్, నరసింహ, పాల్గొన్నారు.

ఇంకా రోడ్డుకు అడ్డంగానే


నార్కట్‌పల్లి మండలంలోని పల్లెపహాడ్–నక్కలపల్లి రోడ్డులో ఇటీవల గాలి వానకు కూలిన విద్యుత్ స్తంభాలు ఇప్పటి వరకు రోడ్డుకు అడ్డంగానే ఉన్నాయి. వైర్లు కూడా రోడ్డుపైనే పడి ఉన్నప్పటికీ అధికారులు నేటికీ స్పందించలేదు. దీంతో విద్యుత్ ప్రమాదాలపై అధికారులు ఎంత అప్రమత్తతతో ఉన్నారో అర్థమవుతుంది. – నార్కట్‌పల్లి

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

శాలిగౌరారం : మండలకేంద్రంలో ఏప్రిల్ 2న నిర్వహించనున్న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న అన్నారు. మండలకేంద్రంలోని ఆపార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి మండలంలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

క్రీడలతో స్నేహ సంబంధాలు


కట్టంగూరు : విజేత జట్టుకు బహుమతి అందజేస్తున్న కొండేటి మల్లయ్య

కనగల్ : క్రీడలతో స్నేహసంబంధాలు పెరుగుతాయని నాగం ఫౌండేషన్ చైర్మన్ నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో నాగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాగం ప్రీమియర్ లీగ్ ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు బుధవారంతో ముగిశాయి. గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేత జట్టులకు నగదుతో పాటు షీల్డ్‌లను అందజేశాడు. ఈ సందర్భంగా నాగం వర్షిత్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తిరందాసు కనకయ్య, బెజవాడ నందగౌడ్, మహేష్, ఆదిమళ్ల దేవేందర్, కట్ట అశోక్, చనగాని యాదగిరిగౌడ్ పాల్గొన్నారు.

కట్టంగూర్ : క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి కొండేటి మల్లయ్య అన్నారు. మండలంలోని ఈదులూరు గ్రామంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీల్లో గెలుపొందిన టీం సభ్యులకు బుధవారం ఆయన బహుమతిని అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రతినిధి సుంకరబోయిన నర్సింహ్మా, బొడ్డుపల్లి సైదులు, ముక్కాముల శేఖర్, నిమ్మనగోటి వెంకటేశ్, బొజ్జ శ్రీను, నల్లమాద రవి, దాసరి లక్ష్మయ్య, యాదయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.